

# ప్రజాజ్యోతి

నల్లగొండ-సూర్యాపేట
యాదాద్రి భువనగిరి

సోమవారం । 18 । మార్చి । 2024 పేజీలు: 9

శరవేగంగా మారుతున్న
బిఆర్ఎస్ రాజకీయ పరిణామాలు..

9

# కలప అక్రమ రవాణాకు అడ్డేది?

## యథేచ్ఛగా ఇటుక బట్టీలకు తరలింపు..!
## వాల్టా చట్టానికి తూట్లు..!
## అధికారుల కన్ను సన్నలలోనే కలప అక్రమ రవాణా



నిడమానూరు,మార్చి17 ( ప్రజాజ్యోతి):అధికారుల అలసత్వం, దళారులకు వరంగా మారింది. నల్గొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజకవర్గంలోని పెదవూర, తిరుమలగిరి (సాగర్), నిడమనూరు,అనుముల మండలాలల్లో కలప అక్రమ రవాణా యథేచ్ఛగా కొనసాగుతోంది. టన్నుల కొద్దీ కలప ఇటుక బట్టీలకు తరలుతోంది. అక్రమార్కులు వాల్టా చట్టానికి తూట్లు పొడిచి రోడ్ల వెంబడి, గుట్టలలో ఏపుగా పెరిగిన చెట్లను నరికి వేయించి సొమ్ము చేసుకుంటున్నారు. రాత్రి, పగలు తేడా లేకుండా చెట్లను నరికి ఏ మాత్రం భయం లేకుండా ట్రాక్టర్లు, బొలెరో వాహనాలు, లారీల్లో తరలిస్తున్నా ..మిగతా 2లో




## ఎన్నికలు శాంతియుత వాతావరణంలో నిర్వహించేందుకు అన్ని రాజకీయ పార్టీలు

# సహకరించాలి

### జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి దాసరి హరిచందన

నల్లగొండ మార్చి 17(ప్రజాజ్యోతి): నల్గొండ జిల్లాలో పార్లమెంటు ఎన్నికలను స్వేచ్ఛగా, శాంతియుత వాతావరణంలో నిర్వహించేందుకు అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి దాసరి హరిచందన కోరారు. శనివారం కేంద్ర ఎన్నికల సంఘం పార్లమెంటు ఎన్నికల షెడ్యూల్ ను విడుదల చేసిన నేపథ్యంలో ఆదివారం ఆమె జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. కేంద్ర ఎన్నికల సంఘం జారీ చేసిన పార్లమెంట్ ఎన్నికల షెడ్యూల్ ప్రకారం ఏప్రిల్ 18న పార్లమెంట్ ఎన్నికల గజిట్ నోటిఫికేషన్ విడుదలవుతుందని, ఏప్రిల్ 25 న నామినేషన్ దాఖలు చేసేందుకు చివరి తేదీ గా నిర్ణయించడం జరిగిందని, 26 న నామినేషన్ల పరిశీలన, 29 న నామినేషన్ల ఉపసంహరణ ఉంటుందని, పార్లమెంటు ఎన్నికల పోలింగ్ మే 13 న జరుగుతుందని, జూన్ 4 వ తేదీన దేశవ్యాప్తంగా పార్లమెంట్ ఎన్నికల ఓట్ల లెక్కింపు ఉంటుందని ఆమె వెల్లడించారు. నల్గొండ జిల్లాలో మొత్తం 1766 ..మిగతా 2లో

## సూర్యాపేటలో టూరిజం అభివృద్ధికి కృషి చేస్తా..

### రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి



3

## ప్రపంచ శాంతికి పాలకులు కృషి చేయాలి

### దేశంలో మత సామరస్యాన్ని కాపాడి రాజ్యాంగ హక్కుల పరిరక్షణ కు పాటుపడాలి

### అఖిలభారత శాంతి సంఘీభావ సంఘం రాష్ట్ర సమన్వయ ప్రధాన కార్యదర్శి కెవిఎల్




7

# ఎన్నికలు శాంతియుత వాతావరణంలో నిర్వహించేందుకు అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలి

**మొదటి పేజీ తరువాయి...**

పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని, 46 ఆక్సిలరీ పోలింగ్ కేంద్రాల ఏర్పాటుకు ప్రతిపాదించామని, 30 ప్రత్యేక పోలింగ్ కేంద్రాలు, 30 మహిళా నిర్వహణ పోలింగ్ కేంద్రాలు, 6 యూత్ పోలింగ్ కేంద్రాలు, మరో 6 పిడబ్ల్యుడి పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు ఆమె వెల్లడించారు. 14.9 లక్షల ఓటర్లు ఉండగా, 7.35 లక్షల పురుష ఓటర్లు, 7.54 లక్షల మహిళా ఓటర్లు ఉన్నారని, కొత్తగా 52,000 మంది ఓటర్లు నమోదయ్యారని తెలిపారు. హెూమ్ ఓటింగ్ కోసం ఆదివారం నుండి

ఫార్మ్ 12 -డి అందుబాటులో ఉంచడం జరిగిందని, ఈ సదుపాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని, సాక్ష్యం యాప్ ద్వారా దరఖాస్తు చేససంచాలకులుతెలిపారు. గత అసెంబ్లీ ఎన్నికలలో 80 సంవత్సరాలు నిండిన సీనియర్ సిటిజన్లకు హెూమ్ ఓటింగ్ సౌకర్యం ఉండేదని, దానిని కేంద్ర ఎన్నికల సంఘం ఈ ఎన్నికలలో 85 సంవత్సరాలకు పెంచినట్లు ఆమె స్పష్టం చేశారు. ఎన్నికల నిర్వహణకు పోలింగ్ సిబ్బంది, ఈవీఎంలు, వివి ప్యాడ్లు అన్ని సిద్ధంగా ఉన్నాయని, ఎన్నికల వ్యయాన్ని నిర్వహించేందుకు జిల్లా కోపరేటివ్ అధికారి నోడల్ అధికారిగా ఎక్స్పెండిచర్ టీం ను ఏర్పాటు చేయడం జరిగిందని, ఎఫ్ ఎస్ టి, ఎస్ ఎస్ టి, వి ఎస్ టి బృందాలు ఇదివరకే వారి పనులను మొదలుపెట్టాయని తెలిపారు. రాజకీయ పార్టీలు ప్రభుత్వ ఆవరణలను, స్థలాలను అధికారిక కార్యాలయాలను ఎన్నికల ప్రచారం కోసం వాడకూడదని, ఎన్నికలకు సంబంధించి ఏవైనా ఫిర్యాదులను సి -విజిల్ తో పాటు, 1950 కంట్రోల్ రూమ్ కి ఫోన్ చేసి



చెప్పవచ్చని ఆమె పేర్కొన్నారు. అన్ని పోలింగ్ కేంద్రాలలో కనీస సౌకర్యాలు కల్పించడం జరిగిందని, ఎన్నికలలో విధులు నిర్వహించే సిబ్బది అందరికీ పోస్టల్ బ్యాలెట్ ను వినియోగించుకొనే ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఎన్నికల వ్యయ నిర్వహణలో భాగంగా రాజకీయ పార్టీలు పాంప్లెంట్లు, పోస్టర్లు తదితరవాటికి ముందస్తు అనుమతి తీసుకోవాలని, అలాగే వాటిలో ఎదుటివారిని రెచ్చగొట్టే విధంగా, మత విద్వేషాలు రెచ్చగొట్టేలా ముద్రించినట్లయితే తప్పనిసరిగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని, అలాగే సోషల్ మీడియాలో వచ్చే ఫేక్ న్యూస్ పై యాక్షన్ తీసుకుంటామని కలెక్టర్ వెల్లడించారు. జిల్లా ఎస్పీ చందనా దీప్తి మాట్లాడుతూ పార్లమెంటు ఎన్నికల సందర్భంగా ప్రభుత్వ యంత్రాంగాన్ని వినియోగించుకుని ఎన్నికల ప్రచారం చేయకూడదని, అదే విధంగా ఏవైనా వేడుకలను ఎన్నికలకు అనుకూలంగా మార్చుకోకూడదని, నామినేషన్ల సందర్భంగా 3 వాహనాలకు మించి వినియోగించరాదని, ప్రైవేట్ ఆవరణలో ఏదైనా ప్రచారానికి సంబంధించి వాడుకున్నట్లయితే యజమాని ముందస్తు అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని తెలిపారు. కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు పార్లమెంట్ ఎన్నికల ప్రవర్తనా నియమావళి శనివారం నుండి అమల్లోకి వచ్చిందని, ఇందుకు సంబంధించి జిల్లా వ్యాప్తంగా హెూర్డింగులు, పోస్టర్లు, బ్యానర్లు వంటి వాటిని తొలగించడం జరుగుతుందని, 72 గంటల్లో పూర్తిగా వీటిని తీసివేస్తామని తెలిపారు. ఎన్నికల సందర్భంగా ఏ ఒక్కరు 50 వేల రూపాయలకు మించి నగదును తీసుకువెళ్ల వద్దని, ఒకవేళ తీసుకు వెళ్ళవలసి వస్తే సరైన ఆధారాలను రుజువుగా ఉంచుకొని తీసుకు వెళ్ళవలసి ఉంటుందని, ఎక్కడైనా డబ్బు స్వాధీనం చేసుకున్నట్లయితే జిల్లా స్థాయిలో గ్రీవెన్స్ కమిటీ వాటిని పరిశీలించిన తర్వాత విడుదల చేస్తుందని తెలిపారు. ఏదైనా ర్యాలీ తీయాల్సి వస్తే పది వాహనాలకు మాత్రమే అనుమతి ఉంటుందని 10 దాటితే తప్పనిసరిగా అనుమతి తీసుకోవాలని ఆమె తెలిపారు. స్పెషల్ కలెక్టర్ నటరాజ్, డిఆర్ఓ డి రాజ్యలక్ష్మి, బిఎస్పీ నుండి ప్రధాన కార్యదర్శి షేక్ చాంద్ పాషా, బిజెపి ప్రధాన కార్యదర్శి లింగస్వామి, ఎంఐఎం కోశాధికారి గౌస్ మహమ్మద్, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ నల్గొండ అశోక్, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు నర్సిరెడ్డి, బిఆర్ఎస్ పార్టీ నుండి పిచ్చయ్య, ఈ సమావేశానికి హాజరయ్యారు.

## పథకాలపై ప్రకటనలు ప్రసారం చేయడం, ప్రచురించడం వంటివి నిలిపివేయాలి

**జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి దాసరి హరిచందన**



నల్లగొండ మార్చి 17(ప్రజాజ్యోతి): పార్లమెంట్ ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలలో ఉన్నందున అన్ని టెలివిజన్ ఛానళ్లు, వార్త పత్రికల లో ప్రభుత్వ పథకాల పై ప్రకటనలు ప్రసారం చేయడం, ప్రచురించడం వంటివి నిలిపివేయాలని జిల్లా కలెక్టర్ ,జిల్లా ఎన్నికల అధికారి దాసరి హరిచందన ఒక ప్రకటనలో తెలిపారు. శనివారం కేంద్ర ఎన్నికల సంఘం పార్లమెంట్ ఎన్నికల షెడ్యూల్ ను విడుదల చేసిందని, ఎన్నికల సంఘం మార్గదర్శకాలమేరకు ప్రభుత్వ పథకాలకు సంబంధించిన అన్ని రకాల ప్రకటనలను ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాలో ప్రసారం చేయటం, ప్రచురించడం నిలిపివేయాలని, అలాగే ప్రభుత్వం సాధించిన విజయాలను సైతం ప్రచురించవద్దని, అలా కాదని ఎన్నికల సంఘం నిబంధనలు ఉల్లంఘిస్తే ఎన్నికల నియమ నిబంధనల ప్రకారం తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆమె తెలిపారు. దీనిని దృష్టిలో ఉంచుకొని ప్రింటు, ఎలక్ట్రానిక్ మీడియా సంస్థలు ఎట్టి పరిస్థితుల్లో ప్రభుత్వ కార్యక్రమాలకు సంబంధించిన అడ్వర్టైజ్మెంట్లు, ప్రభుత్వం సాధించిన విజయాలు వంటివి ఎలక్ట్రానిక్, ప్రింట్ మీడియాలో ప్రచురించడం వంటివి నిలిపివేయాలని స్పష్టంగా కోరారు.

# కలప అక్రమ రవాణాకు అడ్డేది?

**మొదటి పేజీ తరువాయి...**

సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వాల్టా చట్టానికి తూట్లు పొడిచి కలపను తరలిస్తున్నారంటే అధికారులు ఏ మేరకు వ్యాపారులతో లాలూచి పడ్డారో అర్థం చేసుకోవచ్చునని అన్నారు.

**-ప్రతిరోజూ రోడ్ల ప్రక్కనే..**

ప్రతి రోజు రోడ్ల ప్రక్కనే, రోడ్డు మార్గాల్లో కలప తరలుతోంది. అధికారుల చేయి తడిపితే ఎటువంటి ఇబ్బంది ఉండదని, లేని పక్షంలో వేలకు వేలు అపరాధ రుసుం వేసి చేస్తున్నారని అంటున్నారు. విపరీతంగా చెట్లు నరికివేయడంతో వాతావరణ సమతుల్యం దెబ్బతిని వర్షాలు కురవక కరువు పరిస్థితులు ఏర్పడే ప్రమాదముంటుందని ప్రకృతి ప్రేమికులు వాపోతున్నారు. అడవులు కనుమరుగు అవడంతో వన్యప్రాణులు జనావాసాల్లోకి వస్తున్నాయి. ఇప్పటికైనా అధికారులు చెట్ల నరికివేతను అడ్డుకోవాల్సిన అవసరం ఉంది. ఒకవైపు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా హరితహారం కార్యక్రమాన్ని చేపడుతుంటే మరోవైపు అక్రమార్కులు యథేచ్ఛగా చెట్లను నరుకుతూ కలపను అక్రమంగా రవాణా చేస్తున్నారు.

**-అధికారుల అలసత్వం..**

మొక్కలు పెంచి పర్యావరణాన్ని పరిరక్షించాలనే నినాదం అధికారుల అలసత్వంతో కాగితాలకే పరిమితమైంది. అడవులను రక్షించడంతో పాటు వాతావరణ సమతుల్యాన్ని కాపాడేందుకు ప్రభుత్వం వాల్టా చట్టం రూపొందించింది. చెట్లను నరికి వేయాలంటే అటవీశాఖ,రెవెన్యూ సంబంధిత గ్రామ పంచాయతీ నుంచి తప్పనిసరిగా అనుమతి తీసుకోవాలి. కానీ ఇది ఎక్కడా అమలు కావడం లేదు. దీంతో అక్రమార్కులు ఎలాంటి అనుమతులు లేకుండా



రోడ్లకు ఇరువైపులా ఉన్న చెట్లను, గుట్టలను, అడవులలో ఉన్నటువంటి చెట్లను నరికి వేస్తూ పెద్దవూర మండలంలో 05, తిరుమలగిరి (సాగర్) మండలంలో 06, నిడమానూరు మండలంలో 03అనుముల మండలంలో 05 ఇటుక బట్టీలకు యథేచ్ఛగా తరలిస్తున్నారు.

**-మృత్యువాత పడుతున్న జింకలు**

చెట్లను నరికివేయడం, అడవులను ధ్వంసం చేస్తుండటంతో జంతువులు ఆసరా కోల్పోయి కోతులు, జింకలు ఊళ్లలోకి వస్తున్నాయి. గత కొద్దీ రోజుల క్రితం చలకుర్తి సమీపంలో జింక మృత్యువాత పడింది. ఇవి ప్రతి నిత్యం ఊళ్లలో సంచరిస్తున్న విషయాలు పత్రికల్లో చూస్తూనే ఉన్నాం.జింకలు, దుప్పిలు, నెమళు మేత కోసం పంటపొలాలవైపు వస్తున్నాయి. అడవులు నాశనం చేయడంతోనే ఈ పరిస్థితులు నెలకొంటున్నాయి. ఆధునిక యంత్రాలను వినియోగించి గుట్టుచప్పుడు కాకుండా చెట్లను నరికి వేస్తూ వాహనాల్లోతరలిస్తున్నారు.

**-కాసులు కురిపిస్తున్న కలప దందా**

వేప,తుమ్మ చెట్లను సైతం అక్రమార్కులు వదలడం లేదు. పంట చేలు, గుట్టల ప్రాంతాలోని చెట్లు, రోడ్డుకు ఇరువైపులా పెరిగిన వృక్షాలు నేలకూలుస్తున్నారు. కలప వ్యాపారులు తక్కువ ధరకు చెట్లను కొనుగోలు చేస్తున్నారు. వాటిని నరికి వాహనాల్లో ఇతర ప్రాంతాలకు తరలిస్తూ క్వింటాళ్ల చొప్పున అమ్ముకుంటున్నారు. చెట్ల నరికివేత పై అధికారుల నియంత్రణ లేకపోవడంతో విచ్చలవిడిగా అక్రమార్కులు రెచ్చిపోతున్నారు. కలపను అధిక ధరలకు విక్రయిస్తూ అందినకాడికి దండుకుంటున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి కలప అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేయాలని ప్రజలు కోరుతున్నారు.

**-దళారులపై చర్యలు ఏవి..?**

మొక్కలను పెంచడానికి ప్రభుత్వం కోట్లాది రూపాయిలు కేటాయిస్తూ హరితహారం కార్యక్రమాన్ని చేపట్టింది. అయితే కొంత మంది దళారులు చెట్లు నరికి వాటిని అమ్ముకుంటున్నారు. వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సిన అధికారులు పట్టించుకోవడం లేదనే విమర్శలు వెల్లువెత్తు తున్నాయి.ప్రజలకు చెట్ల ఆవశ్యకతను గురించి వివరించాలని చెట్లను నరికివేసిన కారణంగా భవిష్యత్తులో మరిన్ని కరువు కాటకాలు వచ్చే ప్రమాదం ఉందని ప్రతి ఒక్కరూ తమవంతు బాధ్యతగా చెట్లను సంరక్షించాలని అధికారులు అవగాహన కల్పించాలి. చెట్లనునరికి ఇటుక బట్టీలకు అమ్ముకుంటున్న దళారుల పై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని నియోజకవర్గం ప్రజలు కోరుతున్నారు.

**-కలప అక్రమ రవాణాపై చర్యలు తీసుకుంటాం - సాగర్ ఫారెస్ట్ అధికారి-సర్వేశ్వర్**

ప్రతిరోజూ ట్రాక్టర్లు, లారీల ద్వారా కలప తరలుతోందనే విషయం తెలియదు. నల్లగొండ జిల్లా పెద్దవూర మండలం కలప నరికివేయకుండా చర్యలు తీసుకుంటాం. అనుమతులు లేకుండా అక్రమంగా కలప నరకడం, తరలించడం వంటివాటిని అరికడతాం. పట్టుబడిన వారిపై చర్యలు తీసుకుంటాం. సంబంధిత ప్రాంతాలలో నిఘా ఉంచుతాం. ఇటుక బట్టీల్లో దాడులు చేసి చర్యలు చేపడతాం.

# నాలుగో వార్డులో శిధిలావస్థకు చేరుకున్న మురికి కాలువలు

**మురుగునీటితో నిండిన కాలువలను చూపిస్తున్న సిపిఎం నాయకులు**



ఆలేరు, మార్చి 17,(ప్రజా జ్యోతి): నాలుగు సంవత్సరాల క్రితం గ్రామపంచాయతీ నుండి మున్సిపాలిటీగా మారిన ఆలేరు పట్టణంలో పలు వార్డులలో అండర్ డ్రైనేజీ పూర్తిస్థాయిలో నిర్మించకపోవడంతో మురికినీటి కాలువలు శిధిలావస్థకు చేరుకున్నాయని సిపిఎం పట్టణ కార్యదర్శి ఎం ఏ ఇక్బాల్ అన్నారు. సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఆలేరు పట్టణంలోని పలు వార్డులలో నెలకొన్న ప్రజా సమస్యల కార్యక్రమంలో భాగంగా ఆదివారం నాలుగో వార్డులోని పలు వార్డులలో మురుగునీటి వ్యవస్థను పరిశీలించారు. సుభాష్ నగర్ కాలనీ నుండి మహాలక్ష్మి రైస్ ద్వారా శివాలయం వరకు ఉన్న మురికి కాలువలు శిధిలావస్థకు చేరుకున్నాయని అన్నారు. పెరుగుతున్న జనాభా అవసరాలకు అనుగుణంగా పట్టణంలో అభివృద్ధి పనులు చేపట్టకపోవడంతో దుర్వాసనతో ప్రజలు అసౌకర్యానికి గురి అవుతున్నారని, మురికి కాలువలో పూడిక తీయకపోవడంతో నీరు నిల్వ ఉండి దోమలకు ఆవాసంగా మారి ప్రజల అనారోగ్యానికి కారణమవుతున్నాయని, రోడ్డు మీదికి మురికి నీరు వ్యాపించి ప్రజల రాకపోకలకు ఇబ్బందిగా మారుతున్న మున్సిపాల్ సిబ్బంది ఎటువంటి చర్యలు తీసుకోలేదని అన్నారు. 20 సంవత్సరాల క్రితం నిర్మించిన మురుగునీటి వ్యవస్థ సక్రమంగా నిర్వహణ చేయకపోవడంతో కాలువలు శిథిలావస్థకు చేరుకొని కూలిపోతున్నాయని అన్నారు. ఈ విషయంలో మున్సిపల్ పాలకవర్గం ప్రజల సమస్యలు పట్టించుకోక రియల్ ఎస్టేట్, పంచాయతీలు చెబుతూ ప్రజలకు అందుబాటులో ఉండక, ప్రజలకు కావలసిన మౌలిక వసతులు కల్పించక నిర్లక్ష్యం వహిస్తున్నారని తెలిపారు సుభాష్ నగర్ లో వెనుకబడిన తరగతులకు చెందినవారు, దళితులు నివసించడంతో దీన్ని పాలకవర్గం నిర్లక్ష్యం చేస్తున్నారని, ఇటీవల నూతనంగా వెలసిన రియల్ ఎస్టేట్ వెంచర్లలో ప్లాట్లు చేయకమునుపే సిసి రోడ్లు, మురికి కాలువలు నిర్మిస్తున్నారని వెనుకబడిన వర్గాలు నివసిస్తున్న కాలనీలలో కాలువలను నిర్లక్ష్యం చేస్తున్నారని అన్నారు. ఇటీవల మున్సిపల్ అధికారులు ఇంటి టాక్స్ ల కోసం కాలనీలకు వస్తే మురుగ కాలువ నిర్వహణ గురించి ప్రశ్నిస్తే ట్యాక్సు చెల్లించకపోతే ఇంటిలోని వస్తువులను తీసుకువెళ్తామని బెదిరిస్తున్నారని తెలిపారు. ప్రజలకు అన్ని రకాల మౌలిక సౌకర్యాలు కల్పించి, ప్రజలతో మున్సిపల్ అధికారులు, కౌన్సిలర్లు తీరు మార్చుకోవాలని ఆయన హితవు పలికారు. యుద్ధ ప్రాతిపదికన మహాలక్ష్మి రైస్ మిల్, సుభాష్ నగర్, శివాలయం వరకు ఉన్న మురికి కాలువ ను యుద్ధ ప్రాతిపదికన అండర్ గ్రౌండ్ గా నిర్మించాలని, ఈ విషయంలో పాలకవర్గం నిర్లక్ష్యం వహిస్తే ప్రజల సమస్యలపై జిల్లా కలెక్టర్కు వినతి పత్రం అందజేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ నాయకులు మొరిగాడి రమేష్, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు జూకంటి పౌలు, తాళ్లపల్లి గణేష్, చింతల నాగరాజు, బోనగిరి గణేష్, మొగిలి పాక కృష్ణ, దండు నాగరాజు, బొడ్డు కుమార్, బొడ్డు శివ, వినోద్, చింతల చింటూ, మొగిలి పాక నరసింహులు, విజయేందర్, నరసింహులు, ముక్క నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

# 28న కోదాడ బార్ అసోసియేషన్ ఎన్నికలు







కోదాడ టౌన్ మార్చి 17 (ప్రజా జ్యోతి): కోదాడ బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గ ఎన్నికలను ఈనెల 28వ తేదీన నిర్వహించనున్నారు. రాష్ట్ర బార్ కౌన్సిల్ ఆదేశాల మేరకు నూతన కార్యవర్గ ఎన్నిక కోసం సోమవారం నుండి ఎన్నికల ప్రక్రియ ప్రాంభించనున్నారు. ఎన్నికల ప్రక్రియ నిర్వహణ కోసం సీనియర్ న్యాయవాది వేజెళ్ళ రంగారావు ను ఎన్నికల అధికారిగా నియమించారు. సహాయ ఎన్నికల అధికారులుగా న్యాయవాదులు షేక్ జానీపాషా, ఆవుల మల్లికార్జున రావు లను నియమిస్తూ బార్ అసోసియేషన్ సర్వసభ్య సమావేశం లో తీర్మానించారు. ఎన్నికల ప్రక్రియ లో భాగంగా సోమవారం ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేసి, ఈనెల 19న నామినేషన్ల స్వీకరణ చేపట్టనున్నారు. 21న నామినేషన్లు పరిశీలన అనంతరం అదే రోజు సాయంత్రం అర్హత కలిగిన నామినేషన్లు వివరాలు ప్రకటించనున్నారు. 22 న మధ్యానం 3 గంటల వరకు నామినేషన్లు ఉపసంహరణ గడువు వుందని, అనంతరం సాయంత్రం ఐదు గంటలకు పోటీలో ఉండే అభ్యర్థుల వివరాలు ప్రకటించనున్నారు.


ఈనెల 28వ తేదీన ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు పోలింగ్ నిర్వహించి, మధ్యానం 3 గంటల నుండి కౌంటింగ్ ప్రక్రియ నిర్వహించి, గెలుపొందిన వారికి వివరాలు ప్రకటించనున్నారు. ఈ ఎన్నికల ఎన్నికల ప్రక్రియ సజావుగా నిర్వహించేందుకు బార్ అసోసియేషన్ న్యాయవాదులు తమకు సహరించాలని ఈ సందర్భంగా ఎన్నికల అధికారులుగా నియమితులైన ప్రధాన ఎన్నికల అధికారి వేజెళ్ల రంగారావు, సహాయ ఎన్నికల అధికారులు షేక్ జానీపాష, ఆవుల మల్లికార్జున్ లు కోరారు.

# సూర్యాపేటలో టూరిజం అభివృద్ధికి కృషి చేస్తా

**సామాన్య కార్యకర్తకే కాకుండా సూర్యాపేటకు దక్కిన గౌరవం.**

**రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి.**





సూర్యాపేట జిల్లా ప్రతినిధి మార్చి 17(ప్రజాజ్యోతి):సూర్యాపేట జిల్లాను పర్యాటక రంగంగా తీర్చిదిద్దెందుకు నా వంతు కృషి చేస్తానని రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్,టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పటేల్ రమేష్ రెడ్డి అన్నారు.నాపై పెట్టిన నమ్మకాన్ని బాధ్యతలు నిలబెట్టుకుంటా.మంత్రులు కోమటిరెడ్డి ఉత్తంకుమార్ రెడ్డి సీతక్కకు ప్రత్యేక ధన్యవాదాలు.ఆదివారం జిల్లా కేంద్రంలోని ఆయన నివాసంలో రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ గా నియమితులైన సందర్భంగా పలువురు ఆయనను అభినందించి శాలువాలతో సన్మానించారు.ఈ సందర్భంగా పటేల్ రమేష్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నాపై నమ్మకంతో ఇచ్చిన పదవిని శక్తి వంచన లేకుండా తన వంతు సహకారం అందిస్తారని ఇది సామాన్య కార్యకర్తకు దక్కిన గౌరవంగా భావిస్తున్నాను అని తెలిపారు.సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఉన్న పిల్లలమర్రి దేవాలయం,ఉండ్రుగొండ నాగులపాడు,సద్దుల చెరువు అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటారని తెలిపారు.క్రమశిక్షణ కలిగిన కార్యకర్తగా కాంగ్రెస్ పార్టీ గెలుపుకు తనవంతు కృషి చేస్తారని తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయడంలో విజయవంతమైందని తెలిపారు.



## గోల్డెన్ బేకరీని ప్రారంభించిన దేవరకొండ శాసనసభ్యులు బాలునాయక్

కొండ మల్లేపల్లి మార్చి 17 ప్రజా జ్యోతి: కొండమల్లేపల్లి పట్టణ కేంద్రంలో హైదరాబాదు రోడ్డులో ఉడిపి హొటల్ పక్కన నూతనంగా ఏర్పాటు చేసిన గోల్డెన్ బేకరి నీ స్థానిక ప్రజా ప్రతినిదులు మరియు నాయకులతో కలిసి రిబ్బన్ కట్ చేసి దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్ ప్రారంభించారు.ఈ సందర్భంగా దేవరకొండ శాసనసభ్యులు బాలు నాయక్ మాట్లాడుతూ కొండమల్లేపల్లి పట్టణంలో చక్కటి నాణ్యతతో కూడిన బేకరి పెట్టడం చాలా సంతోషంగా ఉందని ఈ బేకరినీ స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించడం సంతోషంగా ఉందనీ వ్యాపార అభివృద్ధికి ప్రజలందరూ సహకరించాలని కోరుకుంటున్నట్లు తెలిపారు.

ఈ కార్యక్రమంలో పీఏసిఎస్ చైర్మన్ దూదిపాల వేణుధర్ రెడ్డి, టీపీసీసీ నాయకులు సిరాజ్ ఖాన్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వేమన్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ శంకర్ నాయక్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు మూడవత్ మంగ్య



నాయక్, మాజీ సర్పంచ్ లు అందుగుల ముత్యాలు, రవి నాయక్ మాజీ ఉప సర్పంచ్ గంధం సురేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శంకర్ గౌడ్, కైసర్ ఖాన్,కోట్ల జగదీష్, వరికుప్పల శ్రీను, నీలం శ్రీను, మధు నాయక్, ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర నాయకులు ఎండీ ఖదీర్,యువజన కాంగ్రెస్ నాయకు లు నాగరాజు, అంబేద్కర్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళ కో-ఆపరేటివ్ కార్పొరేషన్ చైర్మన్‌గా బండ్రు శోభారాణి



ఆలేరు, మార్చి 17, (ప్రజాజ్యోతి): ఆలేరు పట్టణానికి చెందిన మహిళా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఉన్న బండ్రు శోభారాణి రాష్ట్ర మహిళ కో-ఆపరేటివ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గా నియమితులయ్యారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వం ఏర్పాటు అనంతరం పార్టీ విజయానికి కృషి చేసిన నాయకులను పలు కార్పొరేషన్ లో చైర్మన్ లను నియమించిన ముఖ్యమంత్రి బండ్రు శోభారాణిని ఉమెన్స్ డెవలప్మెంట్ చైర్మన్ గా నియమించడం పట్ల ఆలేరు పట్టణవాసులు హర్షం వ్యక్తం చేశారు. గత 30 సంవత్సరాలుగా రాజకీయంగా ఎన్నో ఒడిదోడుకులు ఎదుర్కొంటూ ఈ స్థాయికి చేరిన శోభారాణి తనకు కార్పొరేషన్ చైర్మన్ గా నియమించడం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ విజయానికి తన వంతు కృషి చేశానని, భవిష్యత్తులో పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని, ముఖ్యమంత్రి తనపై ఉంచిన బాధ్యతలను సమర్ధవంతంగా నిర్వహిస్తూ పేరు తెస్తానని, ఉమెన్స్ కో-ఆపరేటివ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గా మహిళ అభివృద్ధికి కృషి చేస్తానని ప్రజా జ్యోతి కి తెలిపారు.

# నేటి నుంచి టెన్త్ పరీక్షలు

**ఆరు పేపర్లు.. ఏడు పరీక్షలు**
**ఉదయం 9,:30 గంటల నుంచి మధ్యాహ్నం 12:30 వరకు**
**ప్రశ్నాపత్రంపై హాల్ టికెట్ నంబర్ రాయాల్సిందే**
**4 పరీక్షా కేంద్రాలు...725 మంది విద్యార్థులు**
**కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు**
**పరీక్ష కేంద్రాల్లో మొబైల్ ఫోన్లు నిషేదం**



హాలియా,మార్చి17(ప్రజా జ్యోతి) : పదవ తరగతి పరీక్షలు నేటి నుంచి మొదలై ఏప్రిల్ 2 వరకు కొనసాగనున్నాయి.ప్రతిరోజు ఉదయం 9:30 నుంచి మధ్యాహ్నం 12: 30 వరకు జరగనుంది.మండల కేంద్రంలో మొత్తం 4 పరీక్షా కేంద్రాల్లో పరీక్షలు నిర్వహించనున్నారు.725 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతున్నారు.జంబ్లింగ్ విధానంలో హాల్ టికెట్ నంబర్లను వేశారు.పరీక్ష కేంద్రాల్లో మొబైల్ ఫోన్లను నిషేధించినట్లు పకడ్బందీగా ఏర్పాటు చేసినట్లు మండల విద్యాధికారి లావూరి బాలు నాయక్ తెలిపారు.పదవ తరగతి విద్యార్థులకు పరీక్షా కేంద్రంలో ఇబ్బందులు తలెత్తకుండా తగు జాగ్రత్తలు తీసుకున్నారు.మొత్తం ఏడు పరీక్షలు నిర్వహించనుంది. ఫిజిక్స్,బయాలజీ పేపర్లను వేర్వేరు రోజులలో నిర్వహించనున్నట్లు చెప్పారు.కాగా ఈ పరీక్షలకు గంటన్నర సమయం కేటాయించింది.ఉదయం 9:30 గంటల నుంచి 11:00 గంటల వరకు పరీక్ష జరగనున్నట్లు తెలిపారు.

### చివరి అర గంటలో పార్ట్ – బీ

అన్ని పరీక్షలకు కేటాయించిన సమయంలో చివరి అరగంట పార్ట్ – బి కి కేటాయించనున్నారు.పరీక్ష సమయం అన్ని పేపర్లకు 3 గంటలు ఉంటుంది. భౌతిక శాస్త్రం,జీవ శాస్త్రానికి కూడా గంటన్నర సమయం ఉంటుంది.కానీ పరీక్షలు వేర్వేరు రోజుల్లో నిర్వహిస్తారు.సైన్స్ లోని రెండు పేపర్లలో ఒక్కో పరీక్షకు ఉదయం 9:30 నుంచి నిర్వహించనుండగా ఉదయం 10:45 గంటలకు పార్ట్– బీ పేపర్ ఇవ్వనున్నారు.మిగిలిన పేపర్లకు చివరి అరగంట బిట్ పేపర్ కు కేటాయించనున్నారు. సైన్స్ మినహా అన్ని పేపర్లకు 80 మార్కుల పరీక్ష నిర్వహిస్తారు.20 మార్కులకు ఇంటర్నల్ మార్కులు ఉంటాయి. భౌతిక శాస్త్రం,జీవశాస్త్రం పేపర్లను 40 మార్కుల చొప్పున మొత్తం 80 మార్కులకు పరీక్ష నిర్వహిస్తారు.

### సీసీ కెమెరాల నిఘాలో పరీక్షల నిర్వహణ

మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,నిర్మల ఉన్నత పాఠశాల,కృష్ణవేణి టాలెంట్ స్కూల్, సెయింట్ జాన్స్ కేరళ మోడల్ స్కూల్ (టైమ్స్) నాలుగు పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు పరీక్ష కేంద్రాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.మొత్తం 725 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతున్నారు.నాలుగు పరీక్ష కేంద్రాలకు నలుగురు చీఫ్ సూపర్డెంట్లు,నలుగురు డిపార్ట్మెంటల్ ఆఫీసర్లు,32 మంది ఇన్విజిలేటర్లను నియామకం చేయడం జరిగిందని ఎంఈఓ బాలు నాయక్ తెలిపారు.పరీక్షకు విద్యార్థులు 30 నిమిషాల ముందే కేంద్రానికి చేరుకోవాలని సూచించారు.

### పదవ తరగతి విద్యార్థులు బిగ్ ఎలర్ట్

నేటి నుంచి పదవ తరగతి పరీక్షలు ప్రారంభం కానున్న నేపథ్యంలో విద్యాశాఖ కీలక నిర్ణయం తీసుకుంది.కాపీయింగ్ నిర్వహణపై ఆదివారం కీలక ఆదేశాలు జారీ చేసింది.ప్రశ్నాపత్రాలు ఇవ్వగానే ప్రతి పేజీపై విద్యార్థులు తమ హాల్ టికెట్ నంబర్ ను రాయాలని తెలిపింది.ఇలా చేస్తే ప్రశ్నాపత్రాలు తారుమారు కాకుండా ఉంటాయని పేర్కొంది.కాపీయింగ్ కు పాల్పడిన వారిని డిబార్ చేస్తామని,ఇందులో సిబ్బంది పాత్ర ఉంటే యాక్ట్ – 25,1997 సి సి ఏ రూల్స్ ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మరోవైపు ఇటీవలే టెన్త్ విద్యార్థులకు ప్రభుత్వం కాస్త ఉపశమనం ఇచ్చే వార్త చెప్పిన సంగతి తెలిసిందే.కొంతకాలం నుంచి అమలులో ఉన్న నిమిషం నిబంధనను ఎత్తివేసింది. పరీక్షా కేంద్రానికి హాజరయ్యేందుకు 5 నిమిషాల గ్రేస్ సమయమిచ్చింది. కాగా మార్చి 18వ తేదీ నుంచి ఏప్రిల్ రెండవ తేదీ వరకు పదవ తరగతి పరీక్షలు జరగనున్నాయి.

### పదవ తరగతి పరీక్ష షెడ్యూల్

తేదీ సబ్జెక్ట్
18-03-2024 ఫస్ట్ లాంగ్వేజ్
19-03-2024 సెకండ్ లాంగ్వేజ్
21-03-2024 థర్డ్ లాంగ్వేజ్ (ఇంగ్లీష్)
23-03-2024 మ్యాథమెటిక్స్ 26-03-2024 ఫిజికల్ సైన్స్
28-03-2024 బయాలజీ
30-03-2024 సోషల్ స్టడీస్
01-94-2024. ఓపెన్ ఎస్ఎస్సి
ఇలాంగ్వేజ్ పేపర్/1 ఒకేషనల్ కోర్స్ థియరీ
02-04-2024 ఓపెన్ ఎస్ఎస్సి లాంగ్వేజ్ పేపర్/2

## ఆలేరులో పదవ తరగతి పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

**ఆలేరు మండలంలో మూడు పరీక్ష కేంద్రాలు.**
**పరీక్షలకు హాజరవుతున్న 672 మంది విద్యార్థులు.**

ఆలేరు, మార్చి 17, (ప్రజా జ్యోతి): నేటి నుండి జరిగే పదవ తరగతి పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆలేరు మండల విద్యాధికారి జంగిటి కృష్ణ ఆదివారం ఒక ప్రకటనలో విలేకరులకు తెలిపారు. ఆలేరు మండలంలో మొత్తం మూడు పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ సంవత్సరం 10వ తరగతి పరీక్షలకు 672 మంది విద్యార్థులు హాజరవుతున్నారని, ఆలేరు పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 240 మంది, జే ఎం జె ఇంగ్లీష్ మీడియం స్కూల్లో 240 మంది, శ్రీ రామకృష్ణ విద్యాలయంలో 192 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతున్నారని తెలిపారు. ఈ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు వారికి కేటాయించిన సెంటర్లకు ఒక గంట ముందుగా చేరుకోవాలని, విద్యార్థులు మాస్ కాపీయింగ్ కు పాల్పడవద్దని, నిరంతరం స్క్వాడ్లు పర్యవేక్షిస్తున్నందున విద్యార్థులు జాగ్రత్తగా ఉండాలని అన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమల్లో ఉన్నందున ఇతరులు పరీక్ష కేంద్రాల సమీపంలోకి రావద్దని విజ్ఞప్తి చేశారు.

## 50 వేలకు మించిన నగదు తీసుకెళ్లకండి

**ఎలక్షన్ కమిషన్**




కొండ మల్లేపల్లి మార్చి 17 ప్రజా జ్యోతి: సార్వత్రిక ఎన్నికలకు కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేసింది. 7 దశల్లో 543 పార్లమెంట్ స్థానాలకు నిర్వహించే ఎన్నికలతో పాటు ఆంధ్రప్రదేశ్, ఒడిశా, సిక్కిం, అరుణాచల్ ప్రదేశ్ రాష్ట్రాలకు, వివిధ కారణాల వలన ఖాళీ అయిన 13 రాష్ట్రాలలోని 26 అసెంబ్లీ స్థానాలకు ఎన్నికలు జరుగనున్నాయి. ఎన్నికల ఫలితాలు జూన్ 4న విడుదల అవుతాయి. ఎన్నికల షెడ్యూల్ ప్రకటనతో నిన్నటి నుండి దేశవ్యాప్తంగా ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లోకి వచ్చింది. 50 వేలకు మించిన నగదు కలిగి ఉంటే ఎన్నికల అధికారులు లేదా పోలీసులు సీజ్ చేసే అవకాశం ఉంది. వెండి బంగారు ఆభరణాలు పెద్ద ఎత్తున కలిగి ఉన్నా కూడా సీజ్ చేసే అవకాశం ఉంది. వ్యాపారం, వివాహం, అత్యవసరాలు లేదా మరే ఇతర అవసరాల నిమిత్తం అయినా 50 వేలకు మించిన నగదు తరలిస్తూ ఉంటే ఆ నగదుకు సంభందించిన రసీదులు అంటే బ్యాంకు నుండి తీసుకున్న లేదా చెల్లించిన పత్రాలు వెంట పెట్టుకోవాలి. తనిఖీల సమయంలో ఈ రసీదులు చూపిస్తే నగదు సీజ్ అవకుండా చూసుకోవచ్చు. ఒకవేళ తనిఖీల్లో మీ నగదు సీజ్ అయితే ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. ఎన్నికల తనిఖీల్లో సీజ్ అయిన నగదు, వెండి బంగారు ఆభరణాలను జిల్లా స్థాయిలో ఉండే ఎన్నికల కమిటికి అప్పగిస్తారు. అధికారులకు తగిన చూపి, అవి సరైనవి అని తేలితే మీ నగదు, విలువైన వస్తువులు వెనక్కి ఇస్తారు. వీలైనంత వరకు 50 వేలకు మించిన నగదు తీసుకుని వెళ్లకుండా ఆన్లైన్ బ్యాంకింగ్, చెక్కులు, యూపీఐ ద్వారా లావాదేవీలు నిర్వహించు కోవడం ఉత్తమం.

## వేసవికాలంలో నీటి సమస్య రాకుండా చర్యలు



మునగాల మార్చి 17 (ప్రజా జ్యోతి): రానున్న వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని గ్రామాలలో తాగునీటి సమస్య రాకుండా ఉండాలని కోదాడ శాసన సభ్యురాలు నలమాధ ఉత్తమ్ పద్మావతి రెడ్డి నియోజకవర్గ వ్యాప్తంగా నిధులను మంజూరు చేశారు. అందులో భాగంగా కలకోవ గ్రామంలో బోరు వేయుటకు రెండు లక్షల రూపాయలు మంజూరు చేయడమైనది. ఆ నిధులతో వేసే బోరు కు కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు పనస శంకర్ కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లో అన్ని గ్రామాలకు సిసి రోడ్లతో పాటు బోర్లు వేయడానికి నిధులు ఇచ్చిన పద్మావతి రెడ్డికి కలకోవ గ్రామ ప్రజల తరపున ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేస్తున్నాము అని అన్నారు. ఈ కార్యక్రమంలో కలకోవ గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పనస సింహాద్రి , కుడుముల వీరయ్య, మండల పార్టీ నాయకులు మాజీ సర్పంచ్ చిర్ర శ్రీనివాస్, కుడుముల వెంకటేశ్వర్లు, పనస సైదులు, మునగలేటి వీరబాబు, ప నస లక్ష్మీనారాయణ, పనస నాగరాజు, కోక్కు నరేష్ , గ్రామ కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పార్లమెంట్ ఎన్నికలకు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి

**ఆర్డీఓ సూర్యనారాయణ**



మోతె మార్చి 17( ప్రజాజ్యోతి ): మోతె మండల పరిధిలోని మామిళ్ళగూడెం చెక్ పోస్ట్ వద్ద పోలీస్ సిబ్బంది అప్రమతంగా ఉండాలని కోదాడ ఆర్డీఓ సూర్యనారాయణ సూచించారు ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో ఇతర ప్రాంతాల నుండి మద్యం డబ్బు, అక్రమంగా రవాణా కాకుండా మమ్మరంగా తనిఖీలు చేపట్టను చేపట్టాలన్నారు. ఎన్నికల కోడ్ కు విరుద్ధంగా ఎటువంటి వ్యాపారాలు చేపట్టిన చట్టపరమైన చర్యలు, తనిఖీ బృందాలు నిరంతర నిఘా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సంఘమిత్ర పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ నీలిపివేత

మోతె మార్చి 17( ప్రజాజ్యోతి ): మండల పరిధిలోని ఉర్లుగొండ పరిసర ప్రాంత నియోదారులకు తేదీ 18-03-2024 న ఉర్లుగొండ సబ్ స్టేషన్ ఫీడర్ ను ఉదయం 6:00 గం నుండి ఉ 9:00 గం వరకు విద్యుత్ నిలిపివేస్తూ విద్యుత్ లైన్లు మరమ్మతులు చేపట్టడం జరుగుతుంది. విద్యుత్ వినియోగదారులు గమనించగలరని మనవి అలాగే మండల పరిధిలోని మామిళ్ల గూడెం సబ్ స్టేషన్ లో మోతె టౌన్ ఫీడర్ లేవెన్ కె వి తీగలకు అడ్డుగా వచ్చిన చెట్లను తొలగించుటకు ఉదయం 6:00 గం నుంచి 8:00 గం వరకు విద్యుత్ తీగలకు అంతరాయం కలిగిస్తున్న చెట్లు తొలగించడం జరుగుతుంది. కాబట్టి విద్యుత్ వినియోగదారులు గమనించగలరని మోతె మండల విద్యుత్ ఏఈ శాంతి అన్నారు.



# ఇసుక ట్రాక్టర్ పట్టివేత

తిరుమలగిరి మార్చి 17 (ప్రజా జ్యోతి): తిరుమలగిరి మున్సిపల్ పరిధిలోని అనంతారం గ్రామం శివారులో గల బిక్కేర్ వాగు నుండి ఎలాంటి అనుమతి లేకుండా అక్రమంగా ఇసుకను రవాణా చేస్తున్న బెల్లి సాయి ఇసుక ట్రాక్టర్ పై కేసు నమోదు చేసిన ఎస్ఐ కె సత్యనారాయణరావు గౌడ్ ఎటువంటి అనుమతులు లేకుండా ఇసుకను రవాణా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు

## ప్రమాదవశాత్తు తాటిచెట్టు పై నుండి పడి గీతా కార్మికుడి మృతి



తిరుమలగిరి మార్చి 17 (ప్రజా జ్యోతి): తాటి చెట్టు పై నుండి ప్రమాదవశాత్తు పడి గీత కార్మికుడు మృతి చెందిన సంఘటన ఆదివారం నాడు తిరుమలగిరి మండలం గుండెపురి గ్రామంలో జరిగింది. ఈ సంఘటనకు సంబంధించి స్థానికులు తెలిపిన ప్రకారం గుండెపురి గ్రామానికి చెందిన గీత కార్మికుడు పాలకుర్తి వెంకన్న ప్రతిరోజు మాదిరిగానే తాటి చెట్టు ఎక్కడానికి వెళ్లి ప్రమాదవశాత్తు కింద పడడంతో అక్కడికక్కడే మృతి చెందాడని తెలిపారు. మృతుడు వెంకన్నకు ఒక కుమార్తె. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు తిరుమలగిరి పోలీసులు కేసు నమోదు చేసి శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం తుంగతుర్తి ఏరియా ఆసుపత్రికి తరలించారు. కాగా గ్రామంలో విషాదఛాయలు నెలకొన్నాయి.. మృతిని కుమార్తె ఈనెల 18 నుండి 10వ తరగతి పరీక్షలు రాయాల్సి ఉంది .

# కష్టపడి పెంచిన చెట్లను నరికేశారు

**ఫంక్షన్ హాల్ సమీపంలో నిర్దాక్షిణ్యంగా తొలగింపు**

రాజాపేట, మార్చి 17 (ప్రజా జ్యోతి) రాజపేట గ్రామపంచాయతీ పరిధిలో పెంచిన మొక్కలు చెట్లుగా వృద్ధి చెందగా వాటిని నరికివేసి విమర్శకు గురయ్యారు. రాజపేట గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో కార్యదర్శి రేకులపల్లి భాస్కర్ రెడ్డి, అప్పటి పాలకవర్గం సిబ్బంది కష్టపడి చెట్లను పెంచారు. రోడ్డు పక్కన, ఎంపీడీవో కార్యాలయం ముందు పెంచిన చెట్లను ఫంక్షన్ హాల్ వారు తొలగించినట్లు చెబుతున్నారు. ఈ విషయంపై సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడం పట్ల ప్రజలు రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సుమారు వందకు పైగా చెట్లను తొలగించినట్లు చెబుతున్నారు. ఈ విషయంపై స్పందించాలని డిమాండ్ చేస్తున్నారు.



# ఇంకేనాళ్లు ఈ గుంతల్లో ప్రయాణం!!

**ప్రభుత్వాలు మారినా వెనిగండ్ల-బంకాపురం రోడ్డు తీరు మారదా..**
**-మరమ్మతులకు నోచుకోని గ్రామాల అంతర్గత రోడ్లు**
**ఇబ్బందుల్లో రైతులు, వాహనదారులు**
**విన్నవించినా ఫలితం శూన్యం**
**గుంతలమయంగా ఉన్న వెనిగండ్ల-బంకాపురం రోడ్డు**





నిడమనూరు, జూలై03(ప్రజాజ్యోతి): మండలంలోని గ్రామాల్లోని అంతర్గత లింక్ రహదారులన్నీ ఏళ్ల తరబడి గుంతలతో ధ్వంసమైపోయాయి. మరమ్మతులకోసం ఎదురుచూస్తున్న వాహనదారులు వెళ్లాలంటే నానా ఇబ్బందులు పడుతున్నారు. వెనిగండ్ల-బంకాపురం,వెనిగండ్ల-నాయుడిపాలెం, శ్రీనాధపురం స్టేజి-ఊట్కూరు,నందికొండ వారిగూడెం-లక్ష్మీ పురం,వేంపాడు-గగ్గినేపల్లివారి గూడెం,మార్లగడ్డ క్యాంపు-కుంటిగోర్లగూడెం-వడ్డెరీగూడెం, గ్రామాల నుంచి నిత్యం వందల పలు వాహనదారులు వడ్డెరీగూడెం,పార్వతీపురం-తుమ్మడం ,తదితర గ్రామాలకు వెళ్లడానికి అనుకూలంగా రహదారి లేకపోవడంతో ఈ రహదారి బిటిరోడ్డు కావడంతో పాటు, కొన్ని చోట్ల కంకర తేలి ఉంది. రైతులు తమ ఎరువులను, పంట ఉత్పత్తులను తరలించడానికి ఈ రహదారులే మార్గాలు. ప్రభుత్వాలు గ్రామీణ రహదారులను బీటీ రహదారులుగా మార్చేందుకు రూ. కోట్లల్లో ఖర్చు చేస్తున్నామని చెబుతున్నా మాటలకు ఇదే నిదర్శనంగా కనిపిస్తు న్నాయి. ఈ రహదారి పై ఎంతో మంది ప్రజాప్రతినిధులకు, అధికారులకు ప్రజలు పలు మార్లు విన్నివించి వినతిపత్రాలు అందజేసినా ఫలితం దక్కలేదు. దీంతో రహదారులన్ని గుంతలతో దర్శనమిస్తున్నాయి. మరికొన్ని చోట్ల శిలాఫలకాలు ఎక్కిరిస్తున్నాయి. రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రజల సౌకర్యార్థం రహదారులు మెరుగుపరచాలని ప్రజలు, రైతులు కోరుతున్నారు.

**ప్రభుత్వాలు స్పందించాలి:కేశబోయిన జానయ్య గౌడ్ , పిఏసిఎస్ డైరెక్టర్,ఊట్కూరు.**

రహదారులన్ని గతంలో దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి నిర్మించి నిధులు మంజూరు చేయించి మెరుగుపర్చారు .అప్పటి నుంచి నేటికీ కనీసం రహదారులు మరమ్మతులకు కూడా నోచుకోవడం లేదని పలువురు వాపోతున్నారు. కనీసం ప్రజల ఇబ్బందులను నేరుగా తెలుసుకొని సమాచారం అందించినా ప్రభుత్వాలు స్పందించడంలేదని మండిపడ్డుతున్నారు. రైతులు పొలాలకు వెళ్లడానికి, ట్రాక్టర్లు, ఎరువులు తరలించడానికి వర్షాకాలంలో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

**రోడ్లు మరమ్మతులు చేయాలి: చల్లా శ్రీనివాస్ రెడ్డి ,లక్ష్మీ పురం**

ఏళ్ల తరబడి ఈ రహదారులన్నీ ఇలానే ఉన్నాయి. రాళ్లల్లో, గుంతలతో చాలా ఇబ్బందులు పడుతున్నాం. రైతులు వర్షాకాలంలో పొలాలకు వెళ్లాలంటే రోడ్లు కొట్టుకుపోయి, గుంతలు పడి ధ్వంసం అవుతున్నాయి. పూర్తిస్థాయిలో రోడ్లకు మరమ్మతులు చేయించాలని ప్రజాప్రతినిధులకు వినతి పత్రాలు అందజేశాం. కానీ ఎవరూ కూడా పట్టించుకున్న వారు లేరు. ఇకనైనా లింక్ రహదారులు మెరుగు పరిచి వాహనదారులకు, రైతులకు ఇబ్బందులులేకుండా చూడాలని కోరుతున్నారు.

# భారతీయ ప్రతిభా రత్న పురస్కారం అందుకున్న బాలెంల రమేష్





అడ్డగూడూరు మార్చి 17 ప్రజా జ్యోతి న్యూస్: అడ్డగూడూరు మండల కేంద్రంలో నిరుపేదలకు సహాయం చేయాలనే ఆలోచనతో ఫౌండేషన్ ఏర్పాటు చేసి, ఇంటి పెద్ద దిక్కు కోల్పోయి ఆర్థిక ఇబ్బందులతో ఉన్న ఎన్నో పేద కుటుంబాలకు సహాయం అందించి, తుంగతుర్తి నియోజకవర్గంలోని అడ్డగూడూరు మండల ప్రజలకు ఉచిత అంబులెన్స్ సేవలను అందిస్తున్న సుగతి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు అడ్డగూడూరు వాసి రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు బాలెంల రమేష్ నేడు భారతీయ ప్రతిభా రత్న పురస్కారం అందుకున్నారు. ఆదివారం రవీంద్రభారతిలో గోల్డెన్ ఫ్యూచర్ గ్లోబల్ సేవ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో సుగతి ఫౌండేషన్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు చేపట్టినందుకుగాను ఫౌండేషన్ చైర్మన్ బాలెంల రమేష్ కి భారతీయ ప్రతిభా రత్న పురస్కారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయనకు వివిధ పార్టీల నాయకులు, ప్రముఖులు, మండల ప్రజలు ప్రశంసల జల్లు కురిపించారు.

# రాజపేటలో 390 మంది ఎస్ఎస్సి పరీక్షకు హాజరు

రాజాపేట, మార్చి 17 (ప్రజా జ్యోతి) : రాజపేట మండలంలోని మూడు పరీక్ష కేంద్రాలలో నేటినుండి జరగనున్న ఎస్ఎస్సి పరీక్షలకు 390 మంది విద్యార్థులు హాజరు కానున్నారు. మొత్తం 13 ప్రభుత్వ 2 ప్రైవేటు పాఠశాలలకు చెందిన విద్యార్థులు మూడు పరీక్షా కేంద్రాలైన రఘునాథపురం లో 90 మంది, రాజపేట బాలుర పాఠశాలలో 160 మంది, బాలికల పాఠశాలలో 140 మంది హాజరుకానున్నట్లు, ఉదయం 9:30 నుండి 12:30 వరకు పరీక్ష నిర్వహించబడుతుందని గంట ముందు పరీక్షా సెంటర్ కు హాజరుకావాలని అధికారులు చెప్పారు. పరీక్ష సమయంలో సెంటర్ వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందని తెలిపారు.

# నూతన దంపతులకు ఆశీర్వాదించిన మాజీ మంత్రి

**రాంరెడ్డి దామోదర్ రెడ్డి**



పెన్ పహాడ్ మండలం మార్చి 17(ప్రజా జ్యోతి): మండల కేంద్రంలోని సత్యగార్డెన్స్ ఫంక్షన్ హాల్ లో జరిగిన,సునిల్ - గౌతమి ల వివాహ మహోత్సవానికి మాజీ మంత్రి సూర్యాపేట నియోజకవర్గ ఇంచార్జ్ రాంరెడ్డి దామోదర్ రెడ్డి, ఏఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి హాజరై నూతన దంపతులను ఆశీర్వదించారు. కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు కొప్పుల వేణారెడ్డి,పెన్ పహాడ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తూముల సురేష్ రావు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ నూతన గ్రామ శాఖ మహిళా అధ్యక్షుల నియామకం

రాజాపేట మార్చి 17 (ప్రజా జ్యోతి ) రాజపేట మండల కేంద్రం కాంగ్రెస్ పార్టీ మహిళా మండల పార్టీ అధ్యక్షురాలు ఆధ్వర్యంలో వివిధ గ్రామ శాఖలలో అధ్యక్షురాలను నియమించి వారికి నియామక పత్రం ఆదివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో రాజపేట టౌన్ అధ్యక్షురాలుగా ఆకిరెడ్డి ఉమా, బసంతపురం అధ్యక్షురాలుగా రేణుక, దూది వెంకటాపురం అధ్యక్షురాలుగా యాదమ్మ, రేణిగుంట అధ్యక్షురాలుగా ఉపేంద్ర, చల్లూరు అధ్యక్షురాలుగా మౌనిక, రఘునాథపురం అధ్యక్షురాలుగా అరుణ, కొత్తజాల అధ్యక్షురాలుగా రమ్య, పాతజాల అధ్యక్షురాలుగా సునీత, ఈ నియామక పత్రాలు మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు నాగారం రేణుక చేతుల మీదుగా ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షురాలు పోలోజు విజయలక్ష్మి ఉపేంద్ర కాంగ్రెస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షుడు నమిల మహేందర్ గౌడ్,నమిలి కెదారి, టౌన్ అధ్యక్షులు ఐరేని నవీన్ కుమార్ మండల జిల్లా నాయకులు గౌరా బక్కయ్య మల్లయ్య తదితరులున్నారు.



# ప్రపంచ శాంతికి పాలకులు కృషి చేయాలి

**దేశంలో మత సామరస్యాన్ని కాపాడి రాజ్యాంగ హక్కుల పరిరక్షణ కు పాటుపడాలి. అఖిలభారత శాంతి సంఘీభావ సంఘం రాష్ట్ర సమన్వయ ప్రధాన కార్యదర్శి కెవిఎల్.**




సూర్యాపేట జిల్లా ప్రతినిధి మార్చి 17(ప్రజాజ్యోతి): దేశాల మధ్య సోదర భావ నెలకొల్పి ప్రపంచ శాంతికి పాలకులు కృషి చేయాలని అఖిలభారత శాంతి సంఘీభావ సంఘం రాష్ట్ర సమన్వయ ప్రధాన కార్యదర్శి కెవిఎల్ అన్నారు.సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ధర్మభిక్షం భవన్ లో అఖిలభారత శాంతి సంఘీభావ సంఘం జిల్లా సమావేశం ఆదివారం జరిగింది.ఈ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ దేశంలో మత సామరస్యాన్ని నెలకొల్పి రాజ్యాంగ హక్కుల పరిరక్షణకు పాటుపడాలని తెలిపారు.ప్రపంచంలో ఘర్షణకు తావులేని యుద్ధ రహిత సమాజం కొరకు శాంతికాముకులు మేధావులు,అభ్యుదయవాదులు అందరూ కృషి చేయాలని,ఇటీవల పరిణామాలు చూస్తుంటే రాజ్యాంగబద్ధమైన పాలనకు బదులు సెక్యులర్ విధానానికి తూట్లు పొడిచే విధంగా పాలకులు వ్యవహరించడం బాధాకరమని ఆక్షేపించారు.రెండో ప్రపంచ యుద్ధాంతం మూడో ప్రపంచ యుద్ధం సంభవించలేదని కానీ కొన్ని అగ్ర రాజ్యాలు ఉక్రెయిన్ లాంటి దేశం రష్యా దాడి చేయడం చూస్తుంటే ప్రపంచశాంతికి విఘాతం కలుగుతుందని దేశాల మధ్య ఘర్షణ,యుద్ధ వాతావరణం సంభవించకుండా ప్రపంచ శాంతి కి ఐక్యరాజ్యసమితి కృషి సల్పాలని కోరారు.చట్టసభ విలువలను ప్రతి ఒక్కరు కాపాడాలని ఆ దిశగా చైతన్యవంత సమాజాన్ని నిర్మించుకోవాలని పిలుపునిచ్చారు.75 సంవత్సరాల స్వాతంత్ర భారత వనిలో ఎన్నికల్లో డబ్బుల ప్రాధాన్యత పెరిగే విధంగా ఎన్నికల్లో పోటీ చేసే నాయకులు వ్యవహరిస్తున్నారని ప్రజాస్వామ్యంలో ఓటుకు నోట్లు తీసుకోవడం ప్రజాస్వామ్య విరుద్ధమైన ప్రక్రియని ఇది మంచి పద్ధతి కాదని హితవు పలికారు.రజాకార్ల నియంతలకు వ్యక్తి వ్యతిరేకంగా ఈ ప్రాంతంలో స్వాతంత్ర సమరయోధులు కామ్రేడ్ ధర్మ బిక్షం,కామ్రేడ్ బి.ఎన్.రెడ్డి,రావి నారాయణరెడ్డి,మల్లు స్వరాజ్యం,ఆరుట్ల కమలాదేవి, ఎందరో మహనీయులు యువకులను, విద్యావంతులను చైతన్యవంతులు చేసి చట్టసభల్లో విలువలు కాపాడారని ఈ సందర్భంగా గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు తొగిటిమురళి,బొమ్మగాని శ్రీనివాస్,అనంతుల మల్లీశ్వరి,బూర వెంకటేశ్వర్లు,పెంద్రా కృష్ణ,వాడపల్లి గోపి తదితరులు పాల్గొన్నారు.

## అక్కెనపల్లిలో జోరుగా అక్రమ నిర్మాణాలు చోద్యం చూస్తున్న కార్యదర్శి కొమ్ము యాదయ్య మహారాజ్




నార్కట్ పల్లి మార్చి 17( ప్రజా జ్యోతి) నల్గొండ జిల్లా నార్కట్పల్లి మండలం అక్కెనపల్లి గ్రామంలో జోరుగా ఒక రైస్ మిల్లు, రెండు ఇండ్ల నిర్మాణాలు జరుగుతున్న గ్రామ కార్యదర్శి నిమ్మకు నీరు పట్టినట్టుగా వ్యవహరించడం సరికాదని, తక్షణమే ఆ అధికారిపై విచారణ జరిపించాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ సీనియర్ నాయకులు కొమ్ము యాదయ్య మహారాజ్ పత్రికప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్రమ నిర్మాణాలపై గత రెండు సంవత్సరాల నుండి లిఖితపూర్వకంగా%ూ% మౌఖికంగా ఫిర్యాదు చేసినప్పటికీ అధికారుల మర్మమేమిటో తెలియజేయడం లేదని, దీనిపై ప్రజావాణిలో జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేసినప్పటికి ఎవరు పట్టించుకోవడం లేదని వారు వాపోయారు.



## టెన్త్ పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు

**ఎంఈవో పానుగోతు చత్రు నాయక్**



మఠంపల్లి మార్చి 17 ప్రజా జ్యోతి: సోమవారం నుంచి ప్రారంభం కానున్న టెన్త్ పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు చేశామని మఠంపల్లి ఎంఈవో పానుగోతు చత్రు నాయక్ తెలిపారు.మఠంపల్లి మండల కేంద్రంలో మూడు పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు.గురుకుల పాఠశాల,వివిహెచ్ఎస్ హై స్కూల్, సెంటెన్స్ స్కూల్ లలో విద్యార్థులు పరీక్షలు రాయనున్నారని తెలిపారు.ఈ మూడు పరీక్ష కేంద్రాలలో 456 మంది విద్యార్థులు పదవ తరగతి పరీక్షలు రాయనున్నట్లు తెలిపారు.30 మంది ఇన్విజిలేటర్లను మూడు పరీక్ష కేంద్రాలకు కేటాయించినట్లు తెలిపారు.పరీక్షా కేంద్రాలలోకి ఇన్విజిలేటర్లతో సహా ఎవరికి సెల్ ఫోన్లు అనుమతి లేదని అన్నారు.ప్రభుత్వ ఆదేశానుసారం పరీక్షా కేంద్రాలలో మౌలిక సదుపాయాలు కల్పించామని అన్నారు.విద్యార్థులకు తాగునీటి సౌకర్యం,వేసవి దృష్ట్యా వైద్య సిబ్బంది కూడా అందుబాటులో ఉంటారని తెలిపారు.పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందని,పదవ తరగతి పరీక్ష ప్రారంభమైన సమయం నుంచి ముగిసే వరకు మండలంలోని జిరాక్స్ సెంటర్లన్ని మూసివేయబడి ఉంటాయని,నిబంధనలు అతిక్రమించిన వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు. విద్యార్థులు ఏటువంటి ఆందోళనకు గురికాకుండా ఆహ్లాదకరమైన వాతావరణంలో పరీక్షలు రాయాలని సూచించారు.ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు హాల్ టికెట్లు నిరాకరించినట్లయితే విద్యార్థులు వెబ్సైట్ నుంచి హాల్ టికెట్లు డౌన్లోడ్ చేసుకుని పరీక్షకు హాజరు కావచ్చని తెలిపారు.

## కార్యకర్తలే కాంగ్రెస్ పార్టీ బలం

**మాజీ సిఎల్పీ నేత కుందూరు జానారెడ్డి**



హాలియా మార్చి17(ప్రజా జ్యోతి) : కాంగ్రెస్ పార్టీకి కార్యకర్తలే బలం బలగం అని మాజీ సిఎల్పీ నేత కుందూరు జానారెడ్డి అన్నారు. ఆదివారం స్వంత కార్యక్రమంపై అనుముల మండలం కొట్టల గ్రామానికి వెళ్లి తిరిగి వస్తుండగా మార్గ మధ్యలో ఉన్న నాయుడుపాలెం గ్రామంలో రామాలయం వద్ద ఉన్న ప్రజలను చూసి వెంటనే తన వాహనాన్ని ఆపి కార్యకర్తల దగ్గరకు వెళ్ళి కలిసి కొద్దిసేపు మాట ముచ్చటస్తూ బాగోలు అడిగి తెలుసుకున్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరు పొందాలని సూచించారు. గ్రామాలలో ఇబ్బందులు ఎదురైతే తమ దృష్టికి తేవాలని చెప్పారు. మహిళలంతా గృహలక్ష్మి పథకాన్ని వినియోగించుకోవాలని తెలిపారు. జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో నల్లగొండ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.

## రాజపేటలో పురగిర క్షత్రియ కులస్తులు ఎమ్మెల్యే బీర్లాకు పాలాభిషేకం



రాజాపేట, మార్చి 17 (ప్రజా జ్యోతి ) రాజాపేట మండల కేంద్రంలో ఆదివారం పురగిర క్షత్రియ పెరిక కుల సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేబినెట్ మీటింగ్లో ప్రత్యేక కార్పొరేషన్ ప్రకటించినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ల ఫోటోలకు రాజాపేట పెరిక కుల సంఘం ఆధ్వర్యంలో పాలాభిషేకం చేసారు . ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు మాడిశెట్టి సత్యనారాయణ, రాజపేట అధ్యక్షుడు సోమసాని రాజమల్లయ్య, మాజీ సర్పంచ్ అంకతి బాలయ్య, పెరిక సంఘం జనరల్ సెక్రెటరీ సురేష్, రాజపేట ఎంపీటీసీ దాచేపల్లి రాజు, అంకతి రమేష్, నర్సిటి కనకయ్య, అంకతి వెంకటేశం, అంకతి శీను, దాచేపల్లి శీను, చింతం వేణు, నరసయ్య, నీలం రాజయ్య, గజ్జల రాజు తదితరులు పాల్గొన్నారు.

## అత్యంత భక్తి శ్రద్ధలతో సంకల్ప సిద్ధి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ధ్రువ మూర్తి ప్రతిష్ట మహోత్సవం

**తిరుమల తిరుపతి దేవస్థానం ప్రధాన అర్చకులు వేణుగోపాల దీక్షలుచే...**

రాజపేట, మార్చి 17 (ప్రజాజ్యోతి): రాజపేట మండలంలోని రేణికుంట గ్రామ రెవెన్యూ పరిధిలో ఆలయ ట్రస్ట్ సభ్యులు ఆధ్వర్యంలో ఆదివారం సంకల్ప సిద్ది శ్రీ వేంకటేశ్వర స్వామి వారి నూతన ఆలయ పూర్ణ ప్రతిష్ట కార్యక్రమం అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. తిరుమల తిరుపతి దేవస్థానం ప్రధాన అర్చక స్వాములు వేణుగోపాల దీక్షలు, చెన్నై కి చెందిన డాక్టర్ ఎం ముత్తు బట్టర్, తిరుపతి ప్రఖ్యాత ఆగమశాస్త్ర విశ్లేషకులు శ్రీనివాస దీక్షితులు, చిన్న తాతపూడి వాస్తవ్యులు బిక్కవోలు కేశవాచార్యులు, గౌతమ్ కృష్ణ, ఆలయ మార్గదర్శకులు సిద్దిపేట బ్రహ్మభట్ల శ్రీనాథ శర్మ సిద్ధాంతి ల పర్యవేక్షణలు, వేద మంత్రోచ్చారణల మధ్య ఈ విశేష తంతు కొనసాగింది. ఈ సందర్భంగా వివిధ జిల్లాలలోని వేలాది మంది భక్తజనులు శ్రీ స్వామి వారి నామస్మరణతో జయ జయ ద్వారాలు చేయగా ద్రమ్మూర్తి ప్రతిష్ట కార్యక్రమం శాస్త్రోక్తంగా, సాంప్రదాయ బద్ధంగా, అత్యంత భక్తిశ్రద్ధల తో శోభయమానంగా జరిగింది. ఆలయ ట్రస్ట్ సభ్యులు కూర కళ్యాణి బద్రీనాథ్, కుంభాల శోభారాణి ఎల్లారెడ్డి, సూది రెడ్డి కళావతి నాగిరెడ్డి, గొట్టం మంజుల రాఘవేంద్ర, సమ్మెట వెంకట రాజేశ్వరి శ్రీనివాసరావు ఇతర భక్తులు పాల్గొన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సోమవారం రోజు శ్రీ స్వామి వారి కళ్యాణోత్సవం ఇతర విశేష పూజ కార్యక్రమాలు ఉంటాయని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.



## ఆడపిల్ల వివాహానికి ఆర్థిక సహాయం

దొంగరి గోపికృష్ణ



పెన్ పహాడ్ మండలం మార్చి 17 (ప్రజాజ్యోతి): ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటూ గ్రామానికి చెందిన ఆడబిడ్డల వివాహానికి ఆర్థిక సాయం చేస్తూ ఆడబిడ్డలకు అండగా నిలుస్తున్నారు లింగాల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు దొంగరి గోపికృష్ణ. ఆదివారం లింగాల గ్రామానికి చెందిన మామిడి భిక్షం తిరపమ్మ ల కుమార్తె గౌతమి వివాహానికి ముఖ్యఅతిథిగా హాజరైన దొంగరి గోపీకృష్ణ నూతన దంపతులు గౌతమి సునీల్ లను ఆశీర్వదించి తను గ్రామ ప్రజలకు మాటిచ్చిన విధంగా గ్రామ ఆడబిడ్డ గౌతమి కి పదివేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామానికి చెందిన ప్రతి ఆడబిడ్డ వివాహానికి తన వంతు ఆర్థిక సహాయాన్ని అందిస్తున్నానని, గ్రామంలోని ప్రతి ఒక్కరి కష్టనష్టాల్లో ఖచ్చితంగా తోడుంటానని తెలిపారు. ఇప్పటివరకు గ్రామంలోని వందలాది మందికి తన వంతు ఆర్థిక సహాయ సహకారాలు అందజేశానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, సూర్యాపేట మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ తూముల భుజంగరావు, జనార్ధన్, గౌతమి, జయమ్మ తదితరులు పాల్గొన్నారు.

## పేకాట రాయుళ్ళపై పోలీసులు దాడి 9మంది అరెస్ట్

అనంతగిరి మార్చి 17(ప్రజా జ్యోతి) : పేకాట స్థావరంపై పోలీసులు దాడిచేసి పేకాట ఆడుతున్న 9మందిని అరెస్టు చేసిన ఘటన మండల పరిధిలోని వాయల సింగారం గ్రామంలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం వాయిలసింగారం గ్రామ శివారులో కొందరు వ్యక్తులు పేకాట ఆడుతున్నట్లు పోలీసులకు నమ్మదగిన సమచారం అందిన వెంటనే పోలీసులు దాడి చేసి 9మందిని పట్టుకున్నారు. వారి నుండి రెండు ఫోన్లను ,రూ 3020 నగదు, ప్లే కార్డ్స్ ను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. అనంతరం ఆదివారం తెల్లవారు జామున మండలంలోని గొండ్రియల గ్రామ సమీపంలో అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తున్న టిప్పర్ ను డ్రైవర్ ను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్సై నవీన్ కుమార్ తెలిపారు.



# నేటి నుండి పదవ తరగతి పరీక్షలు



పెన్ పహాడ్ మండలం మార్చి 17(ప్రజా జ్యోతి): పెన్పహాడ్ మండలంలో నేటి నుండి నుంచి అనగా మార్చి 18 సోమవారం నుండి ఏప్రిల్ 2- 2024 వరకు జరగబోయే పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు మండల కేంద్రంలో రెండు పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని మండల విద్యాధికారి నకిరేకంటి రవి తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,జెడ్ పి హెచ్ ఎస్ పెన్పహాడ్ పరీక్షా కేంద్రం నందు 230 మంది విద్యార్థులు,ఎంపీపీఎస్ పెన్ పహాడ్ పరీక్ష కేంద్రం నందు 95 మంది విద్యార్థులు మొత్తం 325 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నారని. ఈ పరీక్షలు ఉదయం 9 గంటల 30 నిమిషాల నుండి మధ్యాహ్నం 12 గంటల 30 నిమిషాల వరకు నిర్వహించబడతాయని, విద్యార్థులందరూ గంట ముందుగా పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని అన్నారు. ఈ రెండు పరీక్ష కేంద్రాలలో 17 మంది ఇన్విజిలేటర్లు ,ఇద్దరూ చీఫ్ సూపర్డెంట్లు ,ఇద్దరు డిపార్ట్మెంట్ల అధికారులు ,ఇద్దరు సిట్టింగ్ స్క్వాడ్లు ,పరీక్షల విధుల కోసం కేటాయించబడినారు. ఈ రెండు పరీక్ష కేంద్రాలలో సీసీ కెమెరాలు, బెంచీలు, మంచినీటి సౌకర్యం, విద్యుత్తు, టాయిలెట్ సౌకర్యం కల్పించడం జరిగింది. రెండు పరీక్ష కేంద్రాలు గ్రామపంచాయతీ సిబ్బంది సహకారంతో పరిశుభ్రంగా చేయించడం జరిగింది. రేపటినుండి ప్రారంభమయ్యే ఈ పబ్లిక్ పరీక్షలకు రెండు పరీక్ష కేంద్రాల పరిధిలో 144 సెక్షన్ అమలులో ఉంటుంది అలాగే జిరాక్స్ సెంటర్ లను మూసివేయమని కోరడం జరిగింది .ఈ రెండు సెంటర్లలో మెడికల్ ఆఫీసర్ సహకారంతో మెడికల్ సిబ్బంది, అత్యవసర మందులు ఏర్పాటు చేయమని కోరడం జరిగింది. ఆదివారం రెండు పరీక్ష కేంద్రాలను మండల తహసీల్దార్, ఎంపీడీవో పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేసినారు. మండల పరిధిలోని 11 ఉన్నత పాఠశాలల నుంచి పదవ తరగతి బోర్డు ఎగ్జామ్స్ కు హాజరవుతున్నారని తెలియజేశారు.

# నేటి నుంచి పది పరీక్షలు

**-ఎంఈవో బాలునాయక్**

**-మార్చి18నుంచి ఏప్రిల్ 2 వరకు పది పరీక్షలు**



నిడమనూరు,మార్చి17(ప్రజాజ్యోతి): నేటి నుంచి నిడమానూరు మండల పరిధిలో పదొవతరగతి పరీక్షలు నిర్వహిస్తున్నట్లు ఎంఈవో లావూరి బాలు నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పది పరీక్షలకు అన్ని ఏర్పాట్లు సిద్ధం చేసినట్లు ఎంఈవో తెలిపారు. మార్చి18 నుంచి ఏప్రిల్ 02వతేదీ వరకు ఉదయం 9:30 గంటల నుంచి మధ్యాహ్నం12:30 గంటల వరకు పరీక్షలు జరగనున్నాయి. అనంతరం నిడమనూరు స్థానిక ఎంఈవో కార్యాలయంలో ఆదివారం విలేకరుల సమావేశంలో మండల విధ్యాధికారి లావూరి బాలునాయక్ మాట్లాడుతూ మార్చి18నుంచి ఏప్రిల్ 02వతేదీ వరకు ఉదయం 9:30 - మధ్యాహ్నం 12:30 గంటల వరకు పరీక్షలు నిర్వహిస్తారు. ఇందులో భాగంగా తెలుగు, హిందీ, ఆంగ్లం, గణితం, సాంఘిక శాస్త్రం పరీక్షలకు ఉదయం 9:30 - మధ్యాహ్నం 12:30 గంటల వరకు పరీక్షలు నిర్వహిస్తారు. మిగితా రెండు పరీక్షలకు సామాన్య శాస్త్రంలోని పరీక్షకు మాత్రం ఒక్కోక్క భాగం ప్రశ్నపత్రం ఫిజిక్స్(40మార్కులు), జీవశాస్త్రం(40మార్కులు)లకు కేటాయించారు.

అదేవిధంగా పరీక్షా సమయం కూడా 1గం30నిమిషాలకు కుదింపు చేసినట్లు నిడమనూరు ఎంఈవో లావూరి బాలునాయక్ తెలిపారు. మండలంలోని ఆదర్శపాఠశాలలో(170మంది ),ముకుందాపురం జెడ్పిహెచ్ఎస్(60మంది), నిడమనూరు జెడ్పిహెచ్ఎస్ పాఠశాలల్లో (191మంది) విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నట్లు తెలిపారు. ఎస్ ఎస్ సి పరీక్షలను మూడు పరీక్ష కేంద్రాలు ఏర్పాట్లతో పాటు ముగ్గురు సూపరింటెండెంట్ లు, ముగ్గురు డిఫరెంట్ ఆఫీసర్ లు,22మంది ఇన్విజిలేటర్ లు పది పరీక్షా కేంద్రాలకు నియమించినట్లు నిడమనూరు ఎంఈవో లావూరి బాలు నాయక్ తెలిపారు. అదేవిధంగా పది పరీక్షాలకు సీసీ కెమెరాలు అమర్చినట్లు తెలిపారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేశారు. అదేవిధంగా ఇన్విజిలేటర్ ఎవరు సెల్ ఫోన్లు తీసుకొని విధులకు హాజరు కాకూడదని ఎంఈవో లావూరి బాలునాయక్ సూచించారు. మండలంలో మొత్తం 421విద్యార్థులు ఎస్ఎస్ సి పరీక్షలకు హాజరవుతున్నారు .ముగ్గురు సూపరింటెండెంట్ లు, ముగ్గురు డిఫరెంట్ ఆఫీసర్ లు,22మంది ఇన్విజిలేటర్ లు పది పరీక్షా కేంద్రాలకు ఆఫీసర్లను నియామకం చేసినట్లు పేర్కొన్నారు. అదేవిధంగా విధ్యార్థులు అర గంట ముందు పరీక్షా కేంద్రాలకు హాజరు కావాలని సూచించారు . అదేవిధంగా ఒక నిమిషం పరీక్షా సమయానికి అలస్యమైన పరీక్షా కేంద్రాలకు లోపలికి అనుమతి లేకుండా పోయేది. కానీ ఈ పరీక్ష ప్రశ్నపత్రాలు మాత్రం ప్రభుత్వం వెల్లడించారు. అనంతరం మండల కేంద్రంలోని ఆదర్శపాఠశాలలో ,ముకుందాపురం జెడ్పిహెచ్ఎస్, నిడమనూరు జెడ్పిహెచ్ఎస్ పాఠశాలల్లో పది పరీక్షా కేంద్రాల ఏర్పాట్లను అధికారులు పరిశీలించారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అన్ని చర్యలు చేపట్టాలని మండల విధ్యాధికారి లావూరి బాలునాయక్ ఆదేశించారు. అదేవిధంగా పరీక్షా కేంద్రాల వద్ద మంచి నీటి సౌకర్యం ప్రాథమిక చికిత్స కొరకు డాక్టర్లను ప్రతి సెంటర్ వద్ద నియమించారు. వారివెంట చీఫ్ సూపరింటెండెంట్ లు రంజిత, నర్సిరెడ్డి, చంద్రయ్య ,ఉపాధ్యాయులు,తదితరులు ,పాల్గొన్నారు.

# శరవేగంగా మారుతున్న బీఆర్ఎస్ రాజకీయ పరిణామాలు

**కమలనాథుల టచ్‌లోకి బీఆర్ఎస్ ముఖ్యనేతలు..?**

**కాం(గ్రెస్ వైపు మరికొందరు బీఆర్ఎస్ నేతలు...**




నిడమనూరు,మార్చి 17(ప్రజాజ్యోతి):పార్లమెంట్ ఎన్నికల షెడ్యూల్ వెలువడడంతో ఉమ్మడి నల్గొండ జిల్లాలో రాజకీయ పరిణామాలు శరవేగంగా మారుతున్నాయి. అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి చవిచూసిన తర్వాత బీఆర్ఎస్‌లో నేతలు ఉండలేకపోతున్నారు. ముఖ్య నేతలంతా కారు దిగుతుండడంతో గులాబీ అగ్ర నేతలకు కలవరపాటుకు గురవుతున్నారు. ఇప్పటికే బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే సైదిరెడ్డి కాషాయ దళంలో చేరగా, మరో మాజీ ఎమ్మెల్సీ కూడా కమలం గూటికి చేరేందుకు సిద్ధమవుతున్నారట.

రాష్ట్రంలో అధికారం కోల్పోయాక బీఆర్ఎస్ కు షాక్‌ల మీద షాక్‌లు తగులుతూనే ఉన్నాయి. లోక్‌సభ ఎన్నికల వేళ బీఆర్ఎస్ పార్టీకి చెందిన పలువురు నేతలు కాంగ్రెస్, బీజేపీల వైపు చూస్తున్నారు. రాష్ట్ర స్థాయిలో బీఆర్ఎస్ మాజీ ఎంపీలు, ఎమ్మెల్యేలు కారు దిగేస్తున్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఇప్పటికే ఓ మాజీ బీఆర్ఎస్ ఎమ్మెల్యే కమల తీర్థం పుచ్చుకోగా, మరో మాజీ ఎమ్మెల్సీ కూడా కాషాయ కండువా కప్పుకునేందుకు సిద్ధమవుతున్నారట.

**-పోటికి విముఖత చూపిన గుత్తా అమిత్..**

బీఆర్ఎస్‌లో చోటుచేసుకుంటున్న రాజకీయ పరిణామాలతో ముఖ్య నేతలు పార్టీని వీడుతున్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాకు చెందిన శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి తనయుడు గుత్తా అమిత్ రెడ్డి నల్లగొండ ఎంపీ టికెట్‌ను ఆశించారు. అవసరమైతే నల్లగొండ, భువనగిరిలో నుంచి పోటీకి సిద్ధమని కూడా అమిత్ చెప్పారు. పార్టీలో కొందరు నేతలు అమిత్ ను వ్యతిరేకించడంతో బీఆర్ఎస్ నుంచి తాను పోటీ చేసేది లేదని గులాబీ పెద్దలకు ఖరాకండిగా చెప్పారు. మరోవైపు కాంగ్రెస్ లో చేరేందుకు ప్రయత్నాలు చేస్తున్నట్టు జోరుగా ప్రచారం సాగుతోంది. ఇటీవల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, సీఎం సన్నిహితుడు వేం నరేందర్ రెడ్డిలతో భేటీ అయ్యారు. ఈ భేటీలో భువనగిరి నుంచి కాంగ్రెస్ టికెట్ ఇప్పించాలని కోరారట. పార్టీలో చేరాలన్న ప్రతిపాదన కాంగ్రెస్ నుంచి వచ్చిన మాట వాస్తవమేనని సుఖేందర్ రెడ్డి కూడా చెప్పారు.

**-కాంగ్రెస్ వైపు మాజీ ఎమ్మెల్యే ఫైళ్ల శేఖర్ రెడ్డి చూపు..**

మరో నేత భువనగిరి మాజీ ఎమ్మెల్యే ఫైళ్ల శేఖర్ రెడ్డి కూడా కాంగ్రెస్ తీర్థం పుచ్చుకునేందుకు రంగం సిద్ధం చేసుకున్నారట. ఇక ఇప్పటికే హుజూర్ నగర్ బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే సైదిరెడ్డి కాషాయ తీర్థం పుచ్చుకున్నారు. వెంటనే నల్లగొండ ఎంపీ అభ్యర్థిగా బీజేపీ సైదిరెడ్డిని ప్రకటించింది. బీఆర్ఎస్‌లో చోటుచేసుకుంటున్న రాజకీయ పరిణామాలతో మరికొందరు నేతలు కూడా కారు దిగేందుకు సిద్ధమవుతున్నారట. నల్లగొండ జిల్లాకు చెందిన మాజీ ఎమ్మెల్సీ కూడా బీఆర్ఎస్ ను వీడి కమలం వైపు వెళ్లేందుకు రెడీ అవుతున్నారట.

ఉమ్మడి జిల్లాలోని రెండు లోక్‌సభ స్థానాలైన నల్గొండ, భువనగిరిలో పార్టీ తరఫున పోటీ చేసే అభ్యర్థులపైనే తీవ్ర ఉత్కంఠ నెలకొంది. బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్సీ తేరా చిన్నపరెడ్డి నల్లగొండ ఎంపీ టికెట్ ను ఆశించారు. అయితే నల్గొండలో కంచర్ల కృష్ణారెడ్డి పేరు దాదాపు ఖరారైనట్లు తెలిసింది. భువనగిరి అభ్యర్థి కోసం గులాబీ దళపతి కసరత్తు చేస్తున్నారు.

**-కాషాయదళం వైపు చిన్నపరెడ్డి చూపు..**

చిన్నపరెడ్డి గతంలో ఎమ్మెల్సీగా, ఎంపీగా పోటీచేసి ఓడి పోయారు. తరువాత రెండోసారి స్థానిక సంస్థల ఎమ్మెల్సీగా అవకాశం ఇవ్వడంతో విజయం సాధించారు. నోముల నర్సింహయ్య మరణాంతరం నాగార్జున సాగర్ అసెంబ్లీ టికెట్ ఆశించి భంగపడ్డారు. గులాబీ దళపతి మాత్రం నోముల తనయుడు భగత్‌కే అవకాశం ఇచ్చారు. ఆ తర్వాత చిన్నపరెడ్డి ఎమ్మెల్సీ పదవీ కాలం పూర్తయింది. మళ్లీ ఎమ్మెల్సీ అవకాశం ఇస్తారని భావించినా దక్కలేదు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో టికెట్ కోసం ప్రయత్నించినా అధిష్టానం పట్టించుకోలేదు. ప్రస్తుతం బీఆర్ఎస్ చిన్నపరెడ్డిని ఎంపీగా బరిలోకి దింపాలని ఒక దశలో అధిష్టానం ఆలోచన చేసింది. కానీ ఏమైందో తెలియదు.. కానీ, తేరా పార్టీని వీడాలని భావిస్తున్నారట.

**-ఎమ్మెల్సీ కవిత అరెస్ట్ తో..**

ఎమ్మెల్సీ కవిత అరెస్ట్‌తో తాజా రాజకీయ పరిణామాలు, ఎంపీ టిక్కెట్ దక్కక పోవడంతో బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్సీ తేరా చిన్నప రెడ్డి కారు దిగాలని నిర్ణయించుకున్నారట. బీఆర్ఎస్‌ను వీడి బీజేపీలోకి వెళ్లే ప్లాన్‌లో ఉన్నారట. ఈ మేరకు కేంద్ర హెూం మంత్రి అమిత్ షా, రాష్ట్ర అధ్యక్షుడు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిలతో చిన్నప రెడ్డి మంతనాలు జరుపుతున్నారట. అయితే నల్లగొండ ఎంపీ బీజేపీ అభ్యర్థిగా సైదిరెడ్డిని పార్టీ అధిష్టానం ఇప్పటికే ప్రకటించింది. నల్లగొండ ఎంపీ టికెట్ లేనప్పటికీ భవిష్యత్తు రాజకీయాల కోసం కాషాయ దళంలో చేరాలని తేరా చిన్నపరెడ్డి భావిస్తున్నారట.ఉమ్మడి నల్లగొండ జిల్లాలో బీఆర్ఎస్ ముఖ్య నేతలు కారు దిగిపోతుండడంతో గులాబీ పార్టీ కలవర పాటుకు గురవుతోంది.

# పదవ తరగతి పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

**కోదాడ డివిజన్ లో 17 పరీక్ష కేంద్రాలు**
**పరీక్షకు హాజరుకానున్న 3285 మంది విద్యార్థులు**
**విద్యార్థులకు అసౌకర్యం కలగకుండా పరీక్షా కేంద్రాల్లో అన్ని వసతులు**
**పరీక్షా కేంద్రంలో సెల్ ఫోన్ నిషిద్ధం అనుమతి లేదు**
**కోదాడ,అనంతగిరి,మునగాల, చిలుకూరు, నడిగూడెం మండలాల ఎంఈఓ సలీం షరీఫ్**



నడిగూడెం, మార్చి 17, ప్రజా జ్యోతి: కోదాడ డివిజన్ లోని కోదాడ అనంతగిరి చిలుకూరు మునగాల నడిగూడెం మండలాల్లో నేటి నుండి ప్రారంభమయ్యే పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు పరీక్ష కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆయా మండలాల విద్యాధికారి సలీం షరీఫ్ తెలిపారు.ఆదివారం పాత్రికేయులతో మాట్లాడుతూ ఐదు మండలాల్లో 17 సెంటర్లలో మొత్తం 3285 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కానునట్లు తెలిపారు. వీరిలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు 1715, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు 1570 ఉన్నట్లు పేర్కొన్నారు. మండలాల వారీగా కోదాడ మండలంలో 17 ప్రభుత్వ పాఠశాలలు 26 ప్రైవేట్ పాఠశాలలు ఉన్నాయన్నారు. ఇందులో ప్రభుత్వ పాఠశాలల నుండి 656 మంది విద్యార్థులు, ప్రైవేట్ పాఠశాలల నుండి1442 విద్యార్థులు పరీక్షకు హాజరు కానున్నట్లు తెలిపారు. 10 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అనంతగిరి మండలంలో ఏడు ప్రభుత్వ పాఠశాలల నుండి 197 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకానున్నట్లు తెలిపారు. అనంతగిరి మండలంలో ప్రవేట్ పాఠశాలలు లేవని మొత్తం ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులేనని వీరిలో సగం మంది త్రిపురవరం సెంటర్ లో మిగతావారు కోదాడ సెంటర్లలో పరీక్షకు హాజరు కానునట్లు తెలిపారు. నడిగూడెం మండలంలో 11 ప్రభుత్వ పాఠశాలలు ఒక ప్రైవేట్ పాఠశాలలు ఉన్నాయని వీటిలో ప్రభుత్వ పాఠశాలల నుండి 310 మంది విద్యార్థులు ప్రైవేట్ పాఠశాల నుండి ఆరుగురు విద్యార్థులు పరీక్షకు హాజరు కానున్నట్లు తెలిపారు. నడిగూడెంలో రెండు పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మునగాల మండలంలో 11 ప్రభుత్వ పాఠశాలలు 4 ప్రైవేట్ పాఠశాలల ఉన్నాయని ప్రభుత్వ పాఠశాలల నుండి 297 మంది విద్యార్థులు, ప్రైవేట్ పాఠశాలల నుండి 54 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కానునట్లు తెలిపారు. మునగాలలో రెండు పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. చిలుకూరు మండలంలో ఎనిమిది ప్రభుత్వ పాఠశాలలు ఒకటి ప్రైవేట్ పాఠశాల ఉందని ప్రభుత్వ పాఠశాలల నుండి 255 మంది విద్యార్థులు ప్రైవేట్ పాఠశాల నుండి 68 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నట్లు తెలిపారు. చిలుకూరు మండలంలో రెండు పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రతి పరీక్ష కేంద్రానికి చీఫ్ సూపరింటెంట్, డిపార్ట్మెంట్ అధికారి ప్రతి 20 మంది విద్యార్థులకు ఒక ఇన్విజిలేటర్ ను నియామకం చేసినట్టు తెలిపారు. పరీక్షా కేంద్రాల్లో ఎవరికీ సెల్ఫోన్ అనుమతి లేదని అధికారులకు కూడా సెల్ఫోన్ అనుమతి లేదని చెప్పారు విద్యార్థులు భయాందోళన చెందకుండా ప్రశాంతంగా పరీక్షలు రాసేందుకు ఏర్పాట్లు చేశామన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమల్లో ఉంటుందన్నారు.